పత్రికా ప్రకటన

# ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ – విజయవాడలో ప్రత్యేక స్క్లెరల్ కాంటాక్ట్ లెన్సుల పంపిణీచేసిన మొదటి సంస్థ

*ప్రత్యేక సేవలను అందిస్తున్న అధునాతన తృతీయ శ్రేణి నేత్ర సంరక్షణా సౌకర్యం*

**విజయవాడ: 25 జనవరి 2021:** విజయవాడలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) నగరంలో తన రోగులకు ప్రత్యేక స్క్లెరల్ కాంటాక్ట్ లెన్సులను పంపిణీ చేసిన మొట్టమొదటి సంస్థ. జటిలమైన కంటి సమస్యలు, తీవ్రమైన కార్నియా వ్యాధులున్న రోగులకు, మరియుకార్నియా మార్పిడి, కార్నియా చిరుగు బాగుచేయడంవంటి క్లిష్టమైన కంటి శస్త్రచికిత్సలు చేయించుకున్న రోగులకుకూడా ఈ ప్రత్యేక కాంటాక్ట్ లెన్సులు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది.

2011 సంవత్సరంలో విజయవాడలో స్థాపించిన కోడె వెంకటాద్రి చౌదరి (కేవీసి) ప్రాంగణం ఎల్విపిఇఐ మూడవ తృతీయ శ్రేణి నేత్ర సంరక్షణా కేంద్రం. ఇప్పటివరకూ కేంద్రంలో 661,964కు పైగా ఔట్ పేషంట్ల పరీక్షలు, 62,218 శస్త్రచికిత్సలు చేసారు.  అందులో, 36% పరీక్షలు, 53% శస్త్రచికిత్సలు ఉచితంగా చేయబడ్డాయి. తాడిగడపలో ఉన్న ఈ కేంద్రం విజయవాడ మరియు చుట్టుపక్కల ప్రాంత్రాలకు సమగ్ర అధునాతన తృతీయ శ్రేణి నేత్ర సంరక్షణా సౌకర్యాన్ని అందజేస్తున్నది.

"ఎల్విపిఇఐ విజయవాడ సౌకర్యం తమ రోగులకు అత్యుత్తమ నాణ్యత కలిగిన ప్రత్యేక స్క్లెరల్ లెన్సులను అందించడానికి సంసిద్ధంగా ఉన్నదని తెలియజేయడానికి మేము ఎంతో సంతోషిస్తున్నాము. పొడికళ్ళు, లాసిక్-అనంతర పొడికళ్ళు, స్టీవెన్స్-జాన్సన్ సిండ్రోం, కెరాటోకోనస్, కార్నియల్ గ్రాఫ్ట్స్, రసాయనిక మరియు థర్మల్ కాలిన గాయాలవంటి తీవ్రమైన కార్నియా సంబంధిత కంటి సమస్యలున్న రోగులు, తమ దృష్టితో అసంతృప్తిగా ఉన్న సాధారణ కాంటాక్ట్ లెన్సులను ఉపయోగించేవారు లేదా కళ్ళద్దాలు మరియు శస్త్రచికిత్సలతోకూడా స్పష్టంగా చూడలేనివారు ఈ లెన్సులనుంచి ఎంతో ప్రయోజనం పొందగలరు. ఈ లెన్సులు వాడటంవలన కొన్ని కేసులలో కార్నియా మార్పిడి శస్త్రచికిత్సనుకూడా నివారించవచ్చు. సాధారణ కాంటాక్ట్ లెన్సులతో పోలిస్తే సైజులో పెద్దగా ఉండే ఈ లెన్సులను ప్రతి రోగికీ ప్రత్యేకంగా తయారుచేస్తారు. మెరుగైన సౌకర్యం, దృష్టి ఫలితం మరియు దీర్ఘకాలిక ఉపయోగానికి, ఈ లెన్సుల ఉపయోగంపై ప్రతి రోగికీ వ్యక్తిగత శిక్షణ ఇవ్వబడుతుంది", అన్నారు ఎల్విపిఇఐ-విజయవాడలో కార్నియా కన్సల్టెంట్ డా సుషాంక్ ఎ భలేరావ్.

అమెరికాలోని బోస్టన్ ఫౌండేషన్ ఫర్ సైట్ సహకారంతో బోస్టన్ సైట్ స్క్లెరల్ మరియు ప్రోస్ లెన్స్ ఉత్పాదనా సౌకర్యం 2017లో ఎల్విపిఇఐ హైదరాబాదులో ప్రారంభించబడింది. బోస్టన్ సైట్ స్క్లెరల్ ఎఫ్డిఎ-ఆమోదిత లెన్స్ డిజైన్. ఎల్విపిఇఐ సౌకర్యం తన నాణ్యతా నిర్వహణకై ఐఎస్ఓ 13485:2016 ద్వారా ధృవీకరించబడింది మరియు బ్రిటిష్ స్టాండర్డ్స్ ఇన్స్టిట్యూట్ (బిఎస్ఐ) గుర్తించబడింది. భారతదేశంలో ఈ లెన్సులను తయారుచేసి, దేశమంతటా ఇతర నేత్ర సంరక్షణా ప్రదాతలకుకూడా పంపిణీ చేస్తున్న ఏకైక సంస్థ ఎల్విపిఇఐ. సంస్థ హైదరాబాద్, విశాఖపట్నం మరియు భుబనేశ్వర్ ప్రాంగణాలు ఇప్పటికే తమ రోగులకు ఈ ప్రత్యేక నాణ్యతా లెన్సులను అందజేస్తున్నాయి.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పథమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చ్ ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 19 ద్వితీయశ్రేణి కేంద్రాలు; 5 పట్టణ నగర మరియు 200 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

శ్రీ పి వి కిరణ్
ఆపరేషన్స్ హెడ్, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ – విజయవాడ
ఫోన్: + 91 866 6712003; మొబైల్: +91 80995 52020
ఈమెయిల్: pvkiran@lvpei.org
వెబ్ సైట్: www.lvpei.org